CAREERINDIA

**Lang. Code : 18**

इस पुस्तिका में **20** पृष्ठ हैं ।
This booklet contains **20** pages.

# AAT-20-II

**प्रश्न-पत्र II / PAPER II**
**तेलुगु भाषा परिशिष्ट**
**Telugu Language Supplement**
**भाग IV & V / PART IV & V**

परीक्षा पुस्तिका संकेत
Test Booklet Code

**M**

परीक्षा पुस्तिका संख्या
Test Booklet No.

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए ।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20)पर दिए निर्देशों को ध्यान से पढ़ें ।**
**Read carefully the Instructions on the Back Cover (Page 19 & 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें । / For instructions in Telugu see Page 2 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग IV (भाषा I) **या** भाग V (भाषा II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं** ।
2. परीक्षार्थी भाग I एवं भाग II **या** III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से ।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग IV व भाग V के अन्तर्गत दिए गए हैं । भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं ।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉल पॉइंट पेन** का प्रयोग करें ।
5. इस भाषा पुस्तिका का **संकेत** है **M** । यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है । अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं, जो प्रत्येक 1 अंक का है :
   भाग-IV : भाषा-I (तेलुगु) (प्र. 91 से प्र. 120)
   भाग-V : भाषा-II (तेलुगु) (प्र. 121 से प्र. 150)
7. भाग-IV में भाषा-I के लिए 30 प्रश्न और भाग-V में भाषा-II के लिए 30 प्रश्न दिए गए हैं । इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से संबंधित प्रश्न दिए गए हैं । **यदि भाषा-I और/या भाषा-II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लीजिए । जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए ।**
8. **परीक्षार्थी भाग-V (भाषा-II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा I (भाग-IV) में चुनी गई भाषा से भिन्न हो ।**
9. रफ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें ।
10. सभी उत्तर केवल OMR उत्तर पत्र पर ही अंकित करें । अपने उत्तर ध्यानपूर्वक अंकित करें । उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है ।

## *INSTRUCTIONS FOR CANDIDATES*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part IV (Language I) **OR** Part V (Language II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Part I and Part II **OR** III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part IV and Part V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ball Point Pen only** for writing particulars on this page / marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **M**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **two** Parts, IV and V, consisting of **60** Objective Type Questions, each carrying 1 mark :
   Part-IV : Language I - (Telugu) (Q. 91 to Q. 120)
   Part-V : Language II - (Telugu) (Q. 121 to Q. 150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu language have been given. **In case the language/s you have opted for as Language-I and/or Language-II is a Language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The language being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part -V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ____________________
Name of the Candidate (in Capitals) :

अनुक्रमांक : (अंकों में) ____________________
Roll Number : in figures
: (शब्दों में) ____________________
: in words

परीक्षा केन्द्र (बड़े अक्षरों में) : ____________________
Centre of Examination (in Capitals) :

परीक्षार्थी के हस्ताक्षर : ____________________ निरीक्षक के हस्ताक्षर : ____________________
Candidate's Signature : Invigilator's Signature :

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

**M**

www.careerindia.com

CAREERINDIA



**Lang. Code : 18**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

# AAT-20-II

**ప్రశ్న పత్రం II**
**తెలుగు భాష సప్లిమెంట్**
**భాగము IV మరియు V**

పరీక్ష పుస్తక సంకేతం

**M**

**మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.**

**ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ 19 మరియు 20) లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.**

**పరీక్షార్థులకు సూచనలు :**

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండిటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థీ భాగము I మరియు భాగము II లేక III లకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేత **M.** జవాబు పత్రాలలో సైడ్**-2** పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) **60** ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు **1** మార్కు కేటాయించడమైనది :
   భాగం IV : భాష I — (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)
   భాగం V : భాష II — (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. **మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.**
8. **పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.**
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు **OMR** జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య : (అంకెలలో) ____________________

: (అక్షరాలలో) ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) ____________________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________________

Facsimile signature stamp of
Centre Superintendent ____________________

www.careerindia.com

CAREERINDIA



అభ్యర్థులు తెలుగును భాష-I గా ఎంచుకుని ఉన్నట్లయితే భాగము - IV లోని (ప్రశ్న సంఖ్య **91-120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-IV [Q.No. 91 – 120],** if they have opted **TELUGU** as **LANGUAGE – I** only.

www.ca

CAREERINDIA



## భాగము – IV

## భాష –I

## తెలుగు

**అభ్యర్థులు తెలుగును భాష – I గా ఎంచుకుని పున్నట్లయితే భాగము - IV లోని ప్రశ్న సంఖ్య 91-120 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగామును చదివి, **91** నుండి **99** వరకు గల ప్రశ్నలకు సమాధానములు రాయండి.

హైదరాబాదు హిందూ సంఘ సంస్కార సభలో తెలుగులో మాట్లడ నివ్వక గేలిచేసిన పర్యవసానంగా తమ భాషను స్వీయ వ్యక్తిత్వాన్ని నిలుపుకునేందుకు గాను 1921 నవంబర్ 12వ తేదీన టేక్ మాల రంగారావుగారి వసతి గృహంలో ఇష్టాగోష్ఠి చర్చల ఫలితంగా ప్రప్రథమంగా ఆంధ్రజన స్థాపన జరిగింది. 1922 ఫిబ్రవరి 24వ తేదీన కొండా వెంకట రంగారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై, నియమావళి మున్నగునవి తయారు చేసి ఆంధ్ర జన కేంద్ర సంఘానికొక స్వరూప మివ్వడం జరిగింది.

1921 నుండి 1937 వరకు గ్రంథాలయాలు, పత్రికలు, పరిశోధనా మండలులు స్థాపించుకుంటూ కేవలం సభలు, ప్రచార కార్యక్రమాలు మాత్రమే జరుపుకొనేవారు. వర్తక స్వాతంత్ర్యం, వెట్టి చాకిరి, మగ్గాల పన్ను, మొదలగు కరపత్రాలను ప్రచరించారు.

1937 నుండి 1945 వరకు వాక్సభా పత్రికా స్వాతంత్ర్యాలకై ఆందోళనలు సలుపుతూ ఆంధ్రోద్యమం కొంతవరకు రాజకీయ స్థాయికి చేరుకుంది. సప్తమాంధ్ర మహాసభ అయంగార్ కమిటీ రాజ్యాంగ సంస్కరణలను బహిష్కరించ తీర్మానించింది. 1945 నుండి ప్రజాబలం గల విస్తృత ఉద్యమరూపం ధరించి, సంస్థాన ప్రజల కనీస ప్రజాతంత్ర హక్కులకై పోరాటాలు సాగించే దశకు చేరుకుంది. ప్రజా ఉద్యమాల ఫలితంగా నిజాం ప్రభువు భారత ప్రభుత్వంతో 1947 నవంబర్ 29వ తేదీన 'యథాతథపు ఒడంబడిక' చేసుకొనక తప్పలేదు. 1948 సెప్టెంబర్ 13వ తేదీన జరిగిన పోలీస్ చర్యతో భారత యూనియన్‌లో విలీనంకాక తప్పలేదు. ఈ మధ్య కాలంలో సంస్థాన ప్రజలు బహువిధ కష్ట నష్టాలకు గురియై, కార్యకర్తలు అనేక త్యాగాలు చేయవలసి వచ్చింది. చిత్తశుద్ధిగల సేవకులుగా వీరు ప్రజలలో పరిగణింపబడినారు. ఎట్టకేలకు తమ లక్ష్య సాధనలో కృతకృత్యులైనారు.

www.careerindia.com

CAREERINDIA



మొదట కొమఱాజు లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావు, నాయని వెంకట రంగారావు గార్లతో ప్రారంభమైన 'గ్రంథాలయోద్యమం' ఆదిపూడి సోమనాథరావు, మైలవరపు నరసింహ శాస్త్రి మున్నగు పండితుల తోడ్పాటుతో పెంపొంది, ప్రజలలో జాగృతిని చైతన్యాన్ని కలిగించి ఆంధ్రభాషా వికాసానికి ఎనలేని కృషి చేసింది.

సురవరం ప్రతాపరెడ్డి గారి సంపాదకత్వాన 'గోలకొండ', 'నీలగిరి' శ్రీ సబ్నవీసు వెంకటరామ నరసింహారావు సంపాద కత్వాన, 'తెలుగు పత్రిక' శ్రీ ఒద్దిరాజు సీతారామ చంద్రరావు సంపాదకత్వాన ఇలానే శోభ, ప్రగతి, కాకతీయ, తెలంగాణా, సుజాత మున్నగు పత్రికలు సాహిత్య ప్రచారానికి ప్రధాన సాధనాలుగా దోహదమిచ్చినవి.

ఆంధ్ర సారస్వత పరిషత్తు శ్రీ దేవులపల్లి రామానుజరావు గారి నాయకత్వాన, తెలంగాణా రచయితల సంఘం, నవ్య సాహితీ సమితి, వైతాలిక సమితి మున్నగునవి శ్రీ దాశరథి, నారాయణ రెడ్డి, కాళోజి నాయకత్వాన తెలుగు వారిలో అభ్యుదయ భావాలను, సాహిత్య పిపాసను రేకెత్తించి తెలంగాణా యువ కవులను సంఘటిత పరుచుటకు తోడ్పడినవి.

ఆదిరాజు వీరభద్రరావుగారి నేతృత్వాన 'శ్రీ లక్ష్మణ రాయ పరిశోధక మండలి' ప్రాచీన తెలంగాణా శాసనములను, ఆంధ్ర నగరములను వెలికి తెచ్చి, చరిత్ర పరిశోధనకు సహాయపడింది.

ఆంధ్రకేసరి, దేశోద్ధారక, కాకతీయ, విజ్ఞానవర్ధనీ పరిషత్తు మొదలగు గ్రంథమాలలు ఉత్తమ గ్రంథాల ప్రచురణకు పూనుకున్నవి. ఆంధ్రుల సాంఘిక చరిత్రను వ్రాసిన సురవరం ప్రతాపరెడ్డిగారు, ఆంధ్రుల చరిత్ర-సంస్కృతిని రచించిన ఖండవల్లి లక్ష్మీరంజనంగారు ఆంధ్ర సాహిత్య చరిత్రకే మహోపకారం చేసిన వారైనారు.

పూజ్యులు మాడపాటి హనుమంతరావుగారు ఆద్యంతం ఈ మహాకృషికంతా మార్గదర్శకులై నడిపించి 'ఆంధ్ర పితామహుడు' గా చరితార్థులైనారు.

**91.** నిజాం భారత ప్రభుత్వంలో ఒడంబడిక చేసుకొన్న సంవత్సరం

(1) 1945 (2) 1947

(3) 1948 (4) 1937

**92.** 'ఆంధ్ర జన సంఘం' స్థాపించబడిన సంవత్సరం

(1) 1921 (2) 1922

(3) 1933 (4) 1945

**93.** ఈ క్రింది వారిలో 'ఆంధ్ర పితామహుడు'

(1) దేవులపల్లి రామానుజరావు

(2) మాడపాటి హనుమంతరావు

(3) సురవరం ప్రతాపరెడ్డి

(4) ఆదిరాజు వీరభద్రరావు

**94.** నిజాం ప్రభుత్వంపై పోలీసు చర్య జరిగిన సంవత్సరం

(1) 1945 (2) 1948

(3) 1947 (4) 1937

CAREERINDIA



**95.** శ్రీ లక్ష్మణరాయ పరిశోధన మాండలికి నేతృత్వం వహించన వారు
(1) కొండ వెంకటరెడ్డి
(2) టేకు మాల రంగారావు
(3) ఒద్దిరాజు సీతారామచంద్రరావు
(4) ఆదిరాజు వీరభద్రరావు

**96.** తెలుగు పత్రిక సంపాదకులు
(1) సురవరం ప్రతాపరెడ్డి
(2) సబ్నవీసు వేంకట రామ నరసింహారావు
(3) ఒద్దిరాజు సీతారామచంద్ర రావు
(4) దేవులపల్లి రామానుజరావు

**97.** ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి ఎవరి రచన ?
(1) సురవరం ప్రతాపరెడ్డి
(2) ఖండవల్లి లక్ష్మీరంజనం
(3) బద్దిరాజు సీతారామచంద్రారావు
(4) దేవులపల్లి రామానుజరావు

**98.** 'గోలకొండ' పత్రిక సంపాదకులు
(1) వెంకటరామ నరసింహం
(2) సురవరం ప్రతాపరెడ్డి
(3) బద్దిరాజు సీతారామచంద్ర రావు
(4) రావిచెట్టు రంగారావు

**99.** 'ఆంధ్ర సారస్వత పరిషత్తు' ఎవరి నాయకత్వాన ఏర్పడింది ?
(1) సురవరం ప్రతాపరెడ్డి
(2) దాశరథి
(3) కాళోజీ
(4) దేవులపల్లి రామానుజరావు

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన పద్య భాగము చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు **100** నుండి **105** వరకు సరైన సమాధానములు రాయండి.

పాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు
శశ్వత్కుండలోద్భాసితున్
బాలార్కప్రతిమున్ శరాసన ధరున్
బద్ధోగ్రని స్త్రింశు శౌ
ర్యాలంకారు సువర్ణవర్ణు ఘను(గర్ణాఖ్యున్
జగత్కర్ణపూ
ర్ణాలోలద్గుణు( జూచి చూపఱు
ప్రభూతాశ్చర్యులైరచ్చటన్.

**100.** 'సాలప్రాంశు' కు అర్థం
(1) మర్రి చెట్టువలె పొడవైనవాడు
(2) మద్ది చెట్టువలె పొడవైనవాడు
(3) మందార చెట్టువలె ఎర్రనైనవాడు
(4) మోదుగు చెట్టువలె ఉన్నవాడు

**101.** 'బాలార్క' లోని సంధి
(1) వృద్ధి సంధి (2) సవర్ణదీర్ఘ సంధి
(3) గుణ సంధి (4) త్రిక సంధి

**102.** 'బాలర్క' పదమునకు గురు లఘు క్రమం ఈ విధంగా ఉంటుంది.
(1) UUI (2) UUU
(3) UIU (4) UII

**103.** ఈ పద్యంలోని ఛందస్సు ఏ వృత్తానికి చెందుతుంది ?
(1) శార్దూలము (2) మత్తేభము
(3) ఉత్పలమాల (4) చంపకమాల

**104.** ప్రభూత ఆశ్చర్యపరులైంది ఎవరు ?
(1) బాలార్కుడు
(2) కర్ణుడు
(3) శరాసనధరుడు
(4) చూపఱులు

**105.** ఈ పద్యం ఎవరిని వర్ణించింది ?
(1) అర్జునుడు (2) ధర్మజుడు
(3) కర్ణుడు (4) దుర్యోధనుడు

www.careerindia.com

CAREERINDIA



**సూచన :** ఈ క్రింది వాటిలో సరైనదాన్ని ఎన్నికచేసి పూరించండి.

**106.** ప్రతి భాషకూ తనదైన వ్యాకరణం ఉంటుంది, అలాగే అది _____

(1) నియమంచేత నియంత్రించబడుతుంది.

(2) రాజ్యంచేత నియంత్రించబడుతుంది.

(3) కేంద్రంచేత నియంత్రించబడుతుంది.

(4) లిపిచేత నియంత్రించబడుతుంది.

**107.** 'త్రి భాషా' సూత్రం ప్రకారం మూడవ భాష _____

(1) దేశమంతటా ఒకే విధంగా ఉంటుంది.

(2) సంస్కృతం మాత్రమే.

(3) హిందీ, హిందీయేతర రాష్ట్రాలకు భిన్నం.

(4) ఏ విదేశీ భాష అయినా.

**108.** ఒక ఉపాధ్యాయురాలు తన తరగతి గదిలో 'బేటీ బచావో' 'బేటీ పడావో' అనే పోస్టర్‌ను అంటిస్తుంది. దానిని జాగ్రత్తగా పరిశీలించి దాని గురించి ఒక చిన్న పేరాగ్రాఫ్‌ను రాయమని అడుగుతుంది. ఇక్కడ ఉపాధ్యాయురాలు ఉపయోగించిన పోస్టర్ ______.

(1) సాధికారిక సామగ్రి

(2) సమైక్యపరచిన సామగ్రి

(3) విలువైన సామగ్రి

(4) నిరుపయోగ సామగ్రి

**109.** 'ధారాళత' (ఫ్లూయెన్సీ) అంటే ___

(1) తప్పులు లేకుండా రాయటం.

(2) వ్యాకరణ సూత్రాలను స్పష్టంగా వివరించటం ఉపయోగించటం.

(3) వాక్యాలను సరిగా ఉచ్చరించటం.

(4) తననితాను వ్యక్తీకరించుకునేందుకు సునాయసంగా మాట్లాడటం, చదవటం, రాయటం.

**110.** ఆధ్యయనంలో 'బోటమ్ అప్' పద్ధతి అనేది దేనిమీద దృష్టి పెడుతుంది ?

a. ధ్వని

b. వర్ణం (సిలబుల్)

c. వాక్యం

d. పదం

e. అక్షరం

(1) a, d, e, b, c

(2) a, b, c, d, e

(3) a, e, b, d, c

(4) b, c, a, e, d

www.careerindia.com

CAREERINDIA



**111.** ఈ క్రింది వాటిలో 'సామాజిక సంవాదం' అనే విశ్వాసం ప్రాతిపదికగా ఏర్పడిన భాషా సముపార్జనా సిద్ధాంతం ఏది ?

(1) భాషన నేర్చుకొనే వారు అవగాహన చేసుకోగలిగిన సూచనకు పరిచయం చేయబడాలి. అంటే స్వల్ప అధిక స్థాయి సంక్లిష్టతకు.

(2) భాష నేర్చుకోవటమనేది కరిక్యులమ్ అంతటా భాష దృష్టి ఉన్నప్పుడు సాధ్యపడుతుంది.

(3) భాషా నేర్చుకోవటం అనేది అనుకరణకు, పునరుద్ఘాటనకు అవకాశం చిక్కినప్పుడు కుదురుతుంది.

(4) భాషను నేర్చుకునే వాళ్లకు అర్థాన్ని గురించి ఇతరులతో చర్చ చేసేందుకు, సంప్రదించేందుకు సంబంధించిన అవకాశాలు అవసరం.

**112.** ఒక ఉపన్యైపుణ్యంగా ఊహించి చెప్పటం (ప్రిడిక్షన్) అనేది దీనితో సంబంధం కలిగి ఉంటుంది ______.

(1) డ్రాఫ్టింగ్

(2) సంగ్రహపరచటం

(3) నోట్ మేకింగ్

(4) పఠనం

**113.** విద్యార్థులు మంచి ఉద్యోగావకాశాలు తెచ్చుకోవటం కొరకు భాషను నేర్చు-కుంటున్నప్పుడు ఆ భాషను నేర్చుకవటంలో వారికి ఉండే ప్రేరణ ______

(1) అంతర్గతం

(2) బాహ్యగతం

(3) ఉద్యోగ కేంద్రకం

(4) అహం కేంద్రకం

**114.** సమర్థవంతమైన భాషా బోధన తరగతి గదిలో అభ్యాసకులకు ఈ క్రింది అవకాశాన్ని కల్పించటం ఆత్యంత ప్రాముఖ్యత గల అంశం

(1) మూల్యాంకనం

(2) అనుకరణం

(3) అన్యోన్య సంవాదం

(4) దోషాలను తగ్గించటం

**115.** ఒక సమ్మిళిత (ఇన్‌క్లూజివ్) తరగతి గదిలో బోధిస్తున్నప్పుడు ఒక భాషా ఉపాధ్యాయుడు చేయాల్సింది.

(1) ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రతిభలేని విద్యార్థలును పట్టించుకోమని చెప్పటం.

(2) అభ్యసన క్రమంలో అనేక అభ్యసన శైలులను ఉపయోగిస్తూ వారికి మద్దతివ్వటం.

(3) వారికోసం ఒక ప్రత్యేక బోధకుడుని ఏర్పాటు చేయమని ప్రిన్సిపాల్‌కు సిఫారసు చేయటం.

(4) వారు పాఠశాలలోనే తమ ఆరుగంటల కాలాన్ని ప్రశాంతంగా పూర్తిచేసే ఆస్కారాన్నివ్వటం.

www.careerindia.com

CAREERINDIA



116. భాషాకౌశలానికి సంబంధించి ఈ క్రింది వాటిలో ఏది అత్యంత ప్రాముఖ్యం కలిగినది ?

(1) కచ్చితమైన ఉచ్చారణతో చదవటం.

(2) వాచకంలో ప్రతి అధ్యాయం చివర ఇవ్వబడిన వాచక అభ్యాసాలను చేయటం.

(3) కచ్చితత్వాన్ని ధారాళతను పెంపొందింపజేయటం.

(4) తక్కువ ఖర్చు మరియు ఖర్చు రహిత బోధనా సాధనాలను ఉపయోగించటం.

117. ఒక సమర్థుడైన భాషా ఉపాధ్యాయుడు ఈ క్రింది విధంగా చేస్తాడు _____.

(1) తను మాట్లాడే సమయాన్ని అధికం చేయటం.

(2) విద్యార్థులు మాట్లాడే సమయాన్ని అధికం చేయటం.

(3) విద్యార్థులు మాట్లాడే సమయాన్ని కుదించటం.

(4) సమూహ మరియు జంట పదాలను తగ్గించటం.

118. ప్రచురణ సమృద్ధ వాతావరణం అనేది ఈ క్రింది అభ్యసనాలలో అంతర్భాగం _____

(1) పాఠశాల, తరగతి గది

(2) పఠనం, స్వీయం (సెల్ఫ్)

(3) అక్షరాస్యత, భాష

(4) స్వీయం, సమానులు (Peer)

119. ఒక వనరుగా బహుళభాషావాదం అంటే _____

(1) అనేక భాషలు అభ్యసించటం.

(2) పిల్లవాడి భాషలో ప్రతిపదానికి సమానార్థక పదం ఇవ్వటం.

(3) కరిక్యులమ్ అంతటా భాషా బోధన

(4) ఒక వ్యూహగంగా అభ్యాసనకుడి భాషను ఉపయోగించటం.

120. అంకిత్ మీ తరగతి గదిలో దృష్టి సమస్యగల పిల్లవాడు. ఒక భాషా ఉపాధ్యాయులుగా మీరు చేయాల్సింది _____

(1) అభ్యాసం కొరకు అనేక రకాల వర్క్ షీట్స్‌పై దృష్టి పెట్టడం.

(2) మీ బోధనలో అనేక రకాల దృశ్య సంబంధ విషయాల ప్రదర్శన.

(3) అనేక రకాల హావ భావాలను, బాడీ లాంగ్వేజ్ ను ఉపయోగించటం.

(4) ఇంటోనేషన్ మరియు విరామాలు కలిగిన స్పష్టమైన పద్ధతిలో మాట్లాడటం, స్పర్శ, అనుభూతి సంబంధ పద్ధతులను పాటించటం.

www.careerindia.com

అభ్యర్థులు తెలుగును భాష-II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము - V లోని (ప్రశ్న సంఖ్య 121-150 లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part-V [Q.No. 121 – 150]**, if they have opted **TELUGU** as **LANGUAGE – II** only.

CAREERINDIA



## భాగము – V

## భాష – II

## తెలుగు

**అభ్యర్థులు తెలుగును భాష – II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –V లోని ప్రశ్న సంఖ్య 121-150 లకు సమాధానాలు రాయాలి.**

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగాన్ని చదివి, **121** నుండి **128** వరకు గల ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి.

క్లియోపాత్ర క్రీ.పూ. 69వ సంవత్సరంలో ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో జన్మించింది. ఈమె పూర్వీకలు గ్రీస్‌లోని మెసడోనియా నుండి ఈజిప్టు వలసి వచ్చిన టాలమీ వంశస్తులు. తండ్రి టాలమీ 12 ఈజిప్టును పాలించే వాడు. అక్కడి ఆచార వ్యవహారాలు రీత్యా ఈయన తన సోదరిని వివాహమాడగా వారికి జన్మించిన అందాలరాశి క్లియోపాత్ర. ఆమె తన కుటుంబీకులతో గ్రీకు భాష మాట్లాడినా ప్రజలతో ఈజిప్టు భాషలో మాట్లాడమేటగాక తాను ఈజిప్టుల దైవమైన ‘రా’ అనబడే సూర్యుని కుమర్తెగా ప్రకటించుకుంది.

క్రీ.పూ. 51లో తండ్రి టాలమీ-12 మరణించగా ఈమె తన తమ్ముడిని వివాహమాడి ఈజిప్టు రాజసింహసనానికి వారసురాలు అయ్యింది. అప్పుడు ఆమె వయస్సు 17 కాగా ఆమె భర్త, సోదరుడు అయిన టలసామీ-13 వయస్సు 12 సం||లు. ఆచారం ప్రకారం పురుషని చిత్రాలే నాణేలపై ముద్రింపబడేవి కాని క్లియోపాత్ర దానికి తిలోదకాలిచ్చి తన చిత్రాన్నే నాణేలపై ముద్రించింది. ఆమె రాణిగా వారసత్వం స్వీకరించే నాటికి, అంతకుముందు కూడా ఈజిప్టు రోమన్ సామ్రాజ్యానికి సామంత రాజ్యాంగా వుంటు వారికి బహుమతులు ఇచ్చేది. రోమన్‌ల విస్తీర్ణ కాంక్ష అంతటితో ఆగక ఈజిప్టు ఆధీనంలోని సిప్లస్, సిరియా, సిరినేషియా భూభాగాలను కూడా వారు ఆక్రమించారు. క్రీ.పూ. 51-49 ప్రాంతంలో అక్కడ నెలకొన్న కరువు పరిస్థితులు కూడా టాలమి-13 అనుకూలురచే క్లియోపాత్రను అధికారం వదులుకొమ్మని వత్తిడి తెచ్చాయి. స్వయంగా టాలమీ-13 కూడా అలెగ్జాండ్రియా నుండి ఆహార ధాన్యాలు రోమ్‌కి పంపడాన్ని నిషేదించాడు. అది రోమాన్‌లకు మారింత కోప కారణమయ్యింది.

క్రీ.పూ. 48లో జూలియస్ సీజర్ అలెగ్జాండ్రియాను ఆక్రమించాడు. కాని సింహసనం వదులుకోవడానికి ఇష్టంలేని క్లియోపాత్ర శతృసైన్యాల కళ్లుకప్పి రహస్యంగా సీజర్‌ని కలిసింది. ఆమె అంతరంగం టాలమీల పాలనను పునరద్ధంచడమో లేక అధికార-దాహమోకాని ఆమ అలెగ్జాండ్రియాను రక్షించడానికి ప్రయత్నించింది. సీజర్ క్లియోపాత్ర టాలమీ-13ల మధ్యవర్తిత్వం వహించాడుగాని క్లియోపాత్రవైపు మొగ్గుచూపాడు. చిన్న యుద్ధం తర్వాత టాలమీ-13 మరణించగా సీజర్ క్లియోపాత్రను ఈజిప్టు వారసురాలిగా

CAREERINDIA



నిలబెట్టాడు. తన సామ్రాజ్యాన్ని రక్షించుకోవడంకోసం మరో తమ్ముడు టాలమీ-14ని వివాహమాడిందేగాని సీజర్‌కి ప్రేయసిగా మారింది. అతడిపై మక్కువ లేక రాజనీతి లేక రెండు కావొచ్చు. వారికోపుత్రుడు జన్మించాడు. అతడే టలామీ సీజర్. సీజర్ మాత్రం అతడిని తన వారసుడిగా గుర్తించకపోవడమేకాక తనకు కుమారుడు వరుసయ్యే అక్టేవియస్‌ని తన వారసుడిగా గుర్తించాడు. క్రీ.పూ. 5లో క్లియోపాత్ర ఆమె పుత్రుడు సిజేరియన్ అలెగ్జాండ్రియా వదలి రోమ్ వెళ్లారు.

అప్పుడే సీజర్ చంపబడ్డాడు. ఆతర్వాత కుమారుడితో అలెగ్జాండ్రియా తిరిగి వచ్చింది. అదే సమయంలో టాలిమీ-14 మరణించడంతో సీజెరియన్ క్లియోపాత్ర వారసుడుగా ప్రకటించబడ్డాడు. అయితే టాలమీ-14 చనిపోలేదని క్లియోపాత్ర అధికార దాహంవల్ల అతడు చంపబడ్డాడనే కథనమూ వుంది.

రోమన్ సామ్రాజ్యం సీజర్ మరణానంతరం అతడిని సమర్థించే మార్క్ ఆంటోని, అక్టేవియస్ సీజర్‌ల వశమయ్యింది. సీజర్ స్నేహితుడు రోమన్ సెనెటర్ అంటోని ఈజిప్టును విదేయ దేశంగా వుంచే ప్రయత్నంలో అలెగ్జాండ్రియా వెళ్లగా క్లియోపాత్ర సాగర కన్యలా ఆంటోనికి ఎదురేగి ఆహ్వానించింది. ఆంటోని క్రీ.పూ. 36లో క్లియోపాత్రని వివాహమాడాడు. అయితే అతడికి అంతకు ముందే ఒక భార్య ఆక్టేవియావుంది. ఇది రోమన్ సెనేట్‌కి ఆగ్రహం తెప్పించింది.

ఆంటోని మాత్రం దీనికి చలించక తన సామ్రాజ్యాలోని క్రీట్స్, సిప్రస్, పలస్తీనా, ేరస్‌ని క్లియోపాత్ర ఆమె కుటుంబానికి దారా దత్తంచేశాడు. ఆంటోని వల్ల క్లియోపాత్రకు జన్మించిన హెలియోడ, సెలెన్‌లను వారసులుగా ప్రకటించడమే కాక తన అసలు భార్యకు విడాకుల్చి తనకు క్లియోపాత్రకు వున్న సంబంధాన్ని రోమన్ సామ్రాజ్యానికి తెలియజేశాడు. అంతేకాక రోమన్ నాణాలపై క్లియోపాత్ర చిత్రాన్ని ముద్రించి రోమ్‌తో తెగతెంపులు చేసుకొన్నాడు. ఆక్టేవియస్‌సీజర్ ఈజిప్ట్‌పై యుద్ధం ప్రకటించి గ్రీస్ నౌకా స్థావరం వద్ద ఆంటోని సైన్యాన్ని ఓడించగా ఆంటోని తన కత్తితో తానే పడుచుకొని చనిపోయాడు. అతడిని రాజలాంచనాలతో సమాదిచేసి, క్లియోపాత్రనుకూడా చంపడానికి ప్రయత్నించగా ఆమె ఆత్మహత్యకు సిద్ధపడి పాము కాటుతో మరణించింది. ఈజిప్ట ఆచారం ప్రకారం పాముకాటుకి మరణించినవారు చరిత్రలో చిరంజీవులు అవుతారని ప్రతీతి. అందుకే ఆమె ఒక పూలగుత్తిలో పామును తెప్పించుకొని కాటు వేయిచుకొందని ఓ కథ చెప్తుంది.

**121.** ఆంటోని క్లియోపాత్రని పెళ్లాడిన సంవత్సరం.

(1) క్రీ.పూ. 36 (2) క్రీ.పూ. 48
(3) క్రీ.పూ. 49 (4) క్రీ.పూ. 5

**122.** క్లియోపాత్ర తన కుటుంబీకులలో మాట్లాడిన భాష

(1) ఈజిప్ట్ భాష (2) గ్రీకు భాష
(3) సిప్లస్ (4) సిరియన్

**123.** క్లియోపాత్ర తండ్రి టాలమీ మరణించిన సంవత్సరం

(1) క్రీ.పూ. 12 (2) క్రీ.పూ. 49
(3) క్రీ.పూ. 51 (4) క్రీ.పూ. 69

www.careerindia.com

CAREERINDIA



**124.** సీజర్ అలెగ్జాండ్రియాను ఆక్రమించిన సంవత్సరం

(1) క్రీ.పూ. 48 (2) క్రీ.పూ. 69

(3) క్రీ.పూ. 5 (4) క్రీ.పూ. 51

**125.** ఈ క్రింది వారిలో క్లియోపాత్ర కుమారుడెవరు ?

(1) మార్క్ ఆంటోనీ

(2) ఆక్టేవియస్ సీజర్

(3) టాలమీ సీజర్

(4) ఆక్టోవియా

**126.** టాలమీ 14 మరణం తర్వాత క్లియోపాత్ర వారసుడిగా ప్రకటింపబడినది

(1) సిజేరియన్

(2) ఆక్టేవియా

(3) టాలమీ సీజర్

(4) మార్క్ ఆంటోనీ

**127.** ఈ క్రింది వారిలో ఆంటోనీ వల్ల క్రియోపాత్రకు జన్మించినది ఎవరు ?

(1) ఆక్టేవియా

(2) హెలియోడ

(3) సిజేరియన్

(4) టాలమీ సీజర్

**128.** క్లియోపాత్ర రోమును వదిలి వెళ్లనిన సంవత్సరం

(1) క్రీ.పూ. 48 (2) క్రీ.పూ. 51

(3) క్రీ.పూ. 5 (4) క్రీ.పూ. 49

**సూచన :** ఈ క్రింది ఇవ్వబడిన వ్యాస భాగమును చదివి, **129** నుండి **135** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానములు రాయండి.

1953లో ఆంధ్రరాష్ట్ర మేర్పడి, 3 సంవత్సరాలలోనే (1956 లో) 'విశాలాంధ్ర' నిర్మాణం జరిగింది. అయితే ఇంతకు ముందే ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో యిందుకనువగు వాతవరణం ఏర్పడివుంది.

1946 నుండి రాష్ట్ర కమ్యూనిష్టు పార్టీ సమగ్ర భాషా రాష్ట్రాలు కావాలని తీవ్ర ప్రచారం గావించింది. శ్రీ పి. సుందరయ్య 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' అను గ్రంథం వ్రాశారు. పార్టీ దినపత్రిక పేరును 'విశాలాంధ్ర' గా మార్చినారు. అన్ని విద్యా సంస్థలలో ఆంధ్రాభ్యుదయ వారోత్సవాలలో విశాలాంధ్ర కోర్కె ప్రస్ఫుటం చేయబడింది.

1949 నవంబర్ 26వ తేదీన అయ్యదేవర కాళేశ్వరరావుగారి మార్గ-దర్శకత్వాన, 'విశాలాంధ్ర మహాసభ' ఏర్పడింది. 1950 ఫిబ్రవరిలో వరంగల్లులో జరిగిన విశాలాంధ్ర మహాసభ స్థాయి సంఘ సమావేశం, విశాలాంధ్ర నిర్మాణానికి తెలంగాణలో మంచి పునాదులను వేసింది. శ్రీ కోదాటి, రాజలింగం, డాక్టర్ టి.ఎన్ మూర్తి, హయగ్రీవాచారి ప్రభృతులు కాంగ్రెస్ కార్యకర్తలు ఆ మహాసభను దిగ్విజయం చేయుటకు తోడ్పడినారు. ప్రకాశంగారితో సహా ఉభయప్రాంత నాయకులు ఆ సభలో పాల్గొన్నారు.

1950లో నిజామాబాదులో జరిగిన హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ మహాసభ, 1953లో జంటనగరాలలో జరిగిన కాంగ్రెస్ మహాసభ 'సంస్థానాన్ని తక్షణం విభజించి తెలుగు కన్నడ, మహారాష్ట్ర భూభాగాలను ఆయా పరిసర రాష్ట్రాలలో సంలీనం చేయాలనే' తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినవి. ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత మహాంధ్రరాష్ట్ర నిర్మాణానికి యింకా ఎక్కువ బలం చేకూరింది.

www.careerindia.com

1954 జూన్ 13, 14 తేదీలలో 'శ్రీశ్రీ' అధ్యక్షతన హైదరాబాదులో జరిగిన విశాలాంధ్ర సదస్సు, ఫీల్‌ఖానాలో జరిగిన ఆంధ్ర-తెలంగాణా విలీనీకరణ సమ్మేళనం ముఖ్యంగా ఈ సందర్భంలో పేర్కొనదగినవి.

"ఈ విశాలాంధ్రోద్యమం కొత్తదికాదు, ఒకేభాష మాట్లాడే వారు ఒకే రాష్ట్రంలో కలిసివుండాలనే భావం 50 ఏండ్ల క్రితమే మనదేశంలో బలంగా ఏర్పడింది. విశాలాంధ్రోద్యమం అభ్యుదయ పథాన నడుస్తున్నదనే నా అభిప్రాయం" అని ఆంధ్రపితామహ మాడపాటివారు సందేశమిచ్చి ఆశీర్వదించారు.

అప్పటికే ప్రచారం సాగుతున్న 'ప్రత్యేక తెలంగాణ' వాదాన్ని విమర్శిస్తూ, ఆదినుండి భాషారాష్ట్ర విభజనను ప్రబోధిస్తున్న స్వామి రామనందతీర్థ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఇలా హెచ్చరించారు :

"ప్రత్యేక తెలంగాణ దుర్బల రాష్ట్రమవుతుంది. ప్రజాస్వామిక శక్తులను అణచివేయుటకు స్వప్రయోజనపరులకు అప్పుడు ఎంతో అవకాశం కలుగుతుంది. వెంటనే విశాలాంధ్రం ఏర్పడితేనే భారత రిపబ్లిక్ సమైక్యానికి తోడ్పడుతుంది. ప్రత్యేక తెలంగాణావాదం కేవలం ఆవేశంతో కూడుకున్నదే కాని, హేతుయుక్తం కాదు."

విశాలాంధ్ర ఆవశ్యకతను వివరిస్తూ శ్రీదేవులపల్లి రామానుజరావుగారు చక్కని పుస్తకం, కరపత్రాలు ప్రచురించారు. శ్రీపాగ పుల్లారెడ్డి సౌహార్ద ప్రతినిధివర్గంతో బయలుదేరి ఆంధ్ర ప్రాంతాలలో గూడా పర్యటించారు. 'ఆంధ్రజనత', 'తెలుగుదేశం', 'కాకతీయ' పత్రికలు ప్రత్యేక సంచికలు వెలువరించి విశాలాంధ్ర కోర్కెను ప్రచారం గావించినవి. వీరందరి కృషి ఫలితంగా అంతకుపూర్వం యిందుకు ప్రతికూలించిన వారిలో సైతం మార్పు వచ్చింది. మంత్రి మెహిదీనవాజ్ జంగ్, మందుముల నరసింగరావు, పండిత నరేంద్రజీ ప్రభృతులు వెంటనే విశాలాంధ్రను ఏర్పరచడమే సంస్థాన ప్రజలకు శ్రేయస్కరమని ప్రకటను చేశారు.

ముస్లిం భాషా అల్పసంఖ్యాక వర్గాలవారంతా మహాసభ జరిపి తక్షణం విశాలాంధ్ర నేర్పరచమని కోరారు. ముస్లిం విద్యావంతులలో అప్పటి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శ్రీ మీర్ అహ్మమదాలీ ఖాన్, ట్రేడ్ యూనియన్ నాయకుడు స్వర్గీయ మగ్దుం మొహిద్దీన్ శ్లాఘనీయమైన కృషి చేశారు.

వీటన్నిటి ఫలితంగా రాష్ట్రాల పునర్విభజన పరిశీలనకై నియమింపబడిన ఫజులాలీ కమీషన్ విచారణకు వచ్చినప్పుడు, తెలంగాణాకు సంబంధించిన రాష్ట్ర శాసనసభ్యులు 94 మందిలోను 69 మంది విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణం వాంఛనీయమని విజ్ఞాపన పత్రం సమర్పించారు.

సమైక్య రాష్ట్రమే ఆదర్శప్రాయమైనది, కాని 1961లో ఏర్పడబోవు తెలంగాణ శాసనసభలోని మూడింట రెండువంతులు మంది దీనిని సమర్థించినట్లయితే సంలీనం చేయదగునని, సందిగ్ధంగా తన నివేదికలో కమీషన్ సూచించింది. దీనిపై ఆనాడు శ్రీ తెన్నేటి వారు వ్యాఖ్యానిస్తూ, 'కమీషన్ వాదనంతా విశాలాంధ్ర కనుకూలంగాను, డిక్రీమాత్రం ప్రత్యేక తెలంగాణా కనుకూలంగావున్న' దన్నారు. ఈ సిఫార్సు తర్వాత జరిగిన ప్రాంతీయ అలజడులకు కొంత కారణభూతమైనదని చెప్పవచ్చును.

ఈ కమీషన్ నివేదికపైన హైదరాబాదు శాసనసభ 8 రోజులు 38 గంటలసేపు చర్చించింది. తెలంగాణా ప్రజాప్రతి నిధులు 73 మంది విశాలాంధ్రనే కోరారు.

CAREERINDIA



ఢిల్లీలో తర్వాత జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో స్టేట్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు ప్రజల మనో భావాలకు అనుగుణంగా అనుసరించిన వైఖరీ, చూపిన రాజనీతిజ్ఞత, కేంద్ర నాయకులను సుముఖులను చేయడమేగాక, తెలంగాణాలో సైతం విశాలాంధ్ర నిర్మాణానికి అనువగు వాతవరణాన్ని సృష్టించింది.

ఆంధ్రరాష్ట్ర శాసనసభ కర్నూలులో సమావేశమై 'సత్వర ఆంధ్ర-తెలంగాణాల విలీనీకరణలు' కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. తెలంగాణావారు కోరుతున్న హామీలను కూడా అందు పొందుపరిచింది.

**129.** 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం' గ్రంథ కర్త
(1) హయగ్రీవాచారి
(2) పి. సుందరయ్య
(3) అయ్యదేవర కాళేంశ్వరరావు
(4) రాజలింగం

**130.** 1954లో జరిగిన విశాలాంధ్ర సదస్సుకు ఎవరు అధ్యక్షత వహించారు ?
(1) పి. సుందరయ్య
(2) శ్రీ శ్రీ
(3) బూర్గుల రామకృష్ణారావు
(4) బెజవాడ గోపాలరెడ్డి

**131.** "విశాలాంధ్రం ఏర్పడితేనే భారత రిపబ్లిక్ సమెక్యానికి తోడ్పడుతుంది" అని అన్నదెవరు ?
(1) స్వామి రామానంద తీర్థ
(2) మాడపాటి
(3) మెహదీనవాజ్ జంగ్
(4) మందుముల నరసింగరావు

**132.** "విశాలాంధ్ర ఉద్యమం అభ్యుదయ పథాన" నడుస్తున్నదని అభిప్రాయపడిందెవరు ?
(1) శ్రీ. శ్రీ
(2) మీర్ అహ్మమదాలీ ఖాన్
(3) ముగ్దుం మొహియుద్దీన్
(4) మాడపాటి

**133.** జంట నగరాలలో కాంగ్రెస్ మహాసభ ఏ సంవత్సరంలో జరిగింది ?
(1) 1953 (2) 1950
(3) 1949 (4) 1946

**134.** సత్వర ఆంధ్ర తెలంగాణాల విలీనీకరణను కోరుతూ ఆంధ్ర రాష్ట్ర శాసనసభ ఎక్కడ తీర్మానించింది ?
(1) వరంగల్ (2) హైదరాబాద్
(3) కర్నూలు (4) ఢిల్లీ

**135.** విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు ఎవరి మార్గదర్శకత్వంలో ఏర్పడింది ?
(1) కోదాటి
(2) రాజలింగం
(3) టి.ఎస్ మూర్తి
(4) అయ్యదేవర కాళేశ్వరరావు

**సూచన :** ఈ క్రింది వాటిలో అత్యంత సరైనదాన్ని ఎన్నుకుని పూరించండి.

**136.** ఒక అధ్యాయం చెప్పటం పూర్తయ్యాక ఒక ఉపాధ్యాయురాలు తన విద్యార్థులను ఆ వాచకంలోని సాధారణ నామవాచకం, నిర్దిష్ట నామవాచకం మరియు ఆమూర్తనామవాచకం లాంటి నామవాచకాలను గుర్తించి వాటిని అక్కడ ఇవ్వబడిన బాక్సులో రాయమని అడుగుతుంది. ఇది ఈ క్రింది వాటిలో ఒక దానికి ఉదాహరణ.
(1) వ్యాకరణ నియమాలు బట్టీపట్టడం
(2) వ్యాకరణ బోధన
(3) వ్యాకరణ అనువాద పద్ధతి
(4) సందర్భంలో వ్యాకరణం

www.careerindia.com

CAREERINDIA



**137.** ఈ క్రింది వాటిలో ఒకటి అచేతనా క్రమం. దానిని పిల్లలు తమ భావ ప్రసారానికి వాడటం మొదలు పెడతారు.

(1) భాష నేర్చుకోవటం.

(2) భాషా సముపార్జన.

(3) ద్వితీయ భాష

(4) భాషా సామర్థ్యం

**138.** ఒక ఉపాధ్యాయురాలిగా విద్యార్థులలో అధ్యయనం పట్ల ఆసక్తిని ఎలా పెంపొందిస్తారు ?

(1) వారిని కేవలం వాచక పుస్తకాలు చదవమని చెప్పటం.

(2) అధ్యాయాల సంగ్రహాన్ని బట్టీపట్టమని చెప్పటం.

(3) వారి వయసుకు తగిన బాల సాహిత్యాన్ని వాళ్లో ఆసక్తిని పెంచేందుకు ఉపయోగించటం.

(4) వాచకాన్ని వారి మాతృభాషలోకి అనువదించి ఆ తరువాత ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకోమని వారికి చెప్పటం.

**139.** విద్యార్థులు భాష నేర్చుకునే స్థాయిని అంచనా వేయటానికి ఈ క్రింది వాటిలో ఏది మీకు సహకరిస్తుంది ?

(1) విద్యార్థులను తాము బట్టీపట్టిన పద్యాన్ని హావభావాలతో చెప్పమని అడగటం.

(2) అధ్యాయాన్ని వారి మాతృ భాషలోకి అనువవదించటం.

(3) వారి భావాలను స్వేచ్ఛగా పంచుకోవడానికి, భావుకతను వ్యక్తీకరించడానికి అవకాశం కల్పించటం.

(4) పద్యంలోని కవితా పరికరాన్ని గుర్తించమని అడగటం.

**140.** ఒక అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని, సందర్భాన్ని ఆధారం చేసుకొని విద్యార్థులు తాము విన్న వ్యాభోగపు నిర్దిష్ట అర్థ సందేశాలను ఆ భాగాన్ని రూపొందించిన వాక్య పదబంధాలు, పదాల ప్రాతిపదికగా గ్రహిస్తారు. ఈ విధంగా విన్నటువంటి సందేసాన్ని వ్యాఖ్యానించే పద్ధతి

(1) బోటమ్ అప్ ఉపనైపుణ్యం

(2) టాప్ డౌన్ ఉప నైపుణ్యం

(3) ఆసాంత భాషా పద్ధతి

(4) సమగ్ర పద్ధతి

**141.** అభ్యాసకుల భాషాబివృద్ధిని ప్రోత్సహించటానికి ఇచ్చే 'ఫీడ్ బ్యాక్' లో ఈ క్రింది వాటిలో ఏదగి అత్యంత శక్తివంతమైనది ?

(1) విద్యార్థుల దోషాలను ఉపాధ్యాయురాలు వెంటనే ఎత్తి చూపాలి.

(2) భాష బాగా సమస్యాత్మకంగా ఉన్న విద్యార్థులకు మాత్రమే ఉపాధ్యాయురాలు 'ఫీడ్ బ్యాక్' అందించాలి.

(3) ఉపాధ్యాయురాలు దోషాలను విశ్లేషించి ఆ దోషాలను పరిహరించే వ్యూహం రూపొందగించాలి. ఈ క్రమంలో వారి మాతృభాష ప్రభావం వల్ల దొర్లిన దోషాలను విస్మరించాలి.

(4) విద్యార్థులు ఉపాధ్యాయురాలు తమ దోషాలను తరగతి గదిలో ఎత్తిచూపటాన్ని ఇష్టపడరని భావించి వాళ్ల దోషాలను పట్టించుకోకూడదు.

**142.** పాఠ్య పుస్తకాలను దాటి వెళ్ళటమంటే ______

(1) వాచక పుస్తకాలకంటే కొంత ఎక్కువ స్థాయిలో బోధించటం.

(2) వాచక పుస్తకాల్లో ఇచ్చిన దానికి అదనంగా ఉండే సమాచారాన్నివ్వటం.

(3) వాచక పుస్తకాన్ని పూర్తి చేయటమనేది అవసరం కాదు.

(4) వాచక పుస్తకపు సంక్లిష్టతాస్థాయి విద్యార్థుల అవగాహన స్థాయికి ఆవల ఉండటం.

www.careerindia.com

CAREERINDIA



**143.** భాషకు సంబంధించిన ఒక అధ్యాయాన్ని బోధించే క్రమంలో ఒక ఉపాధ్యాయురాలు సైన్సు, సామాజిక శాస్త్రాలలోని పాఠ్యంశాలను కూడా ఉపయోగిస్తుంది. అలాగే విద్యార్థులను అవికూడా భాషకు సంబంధించిన అధ్యాయానికి చెందినవి కాబట్టి చదవమని చెబుతుంది. ఇది ఏ పద్ధతి ?

(1) అంతర్విషయ బోధన (ఇంటర్ డిసిప్లినరీ)
(2) కరిక్యులమ్ అంతటా భాష
(3) బహు భాషల బోధన
(4) విషయ – భాష బోధన

**144.** ఈ క్రింది సామర్థ్యాన్నివ్వటం ద్వారా విద్యార్థులలో మాట్లడే నైపుణ్యాన్ని బాగా పెంచవచ్చు _____

(1) సవాలుగా ఉండే, మరియు సంక్లిష్టమైన వాచకాలను చదవటం.
(2) ఉపాధ్యాయురాలు ఇచ్చిన నమూనా ఉచ్చారణ అంశాలను వినటం.
(3) నిజ జీవిత సందర్భాలలో విషయం వ్యక్తీకరించటం.
(4) మాట్లాడేటప్పుడు అన్ని దోషాలను పరిహరించటం.

**145.** వ్యాకరణం నేర్చుకోవటమనేది అభ్యాసకులకు ఈ క్రింది అంశాన్ని అభివృద్ధి పరచుకోవటానికి ఉపకరిస్తుంది.

(1) అక్షరాస్యత (2) కచ్చితత్వం
(3) ధారాళత (4) పదసంపద

**146.** ఒక భాషా ఉపాధ్యాయురాలు విద్యార్థులను ఒక వర్షం కురిసిన రోజు తమ అనుభవాలను తమ ప్రక్క విద్యార్థులకు చెప్పమని అడుగుతుంది. ఈ అభ్యాసానం

(1) కథనం చెప్పుతుండగా తరగతి గదిని శబ్దాలతో నిండిపోతుంది.
(2) భావాలను మౌఖికంగా వ్యక్తం చేయడాన్ని పెంపొందిస్తుంది.
(3) తరగతి గదిలో క్రమశిక్షణా రాహిత్యాన్ని సృష్టిస్తుంది.
(4) పాఠ్యపుస్తకాలు చదవడంలోని విసుగును నిరోధిస్తుంది.

**147.** రాయటానికి సంబంధించిన పరిక్రమ విధానం (ప్రాసెస్ అప్రోచ్) అనేది ఈ క్రింది వాటితో ఉంటుంది.

a. ఎడిటింగ్ b. మేధోమథనం
c. రివైజింగ్ d. డ్రాఫ్టింగ్

(1) a, b, c, d (2) b, c, a, d
(3) a, d, c, b (4) b, d, c, a

**148.** ఒక భాషోపాధ్యాయురాలు తన విద్యార్థులను తమ పోర్ట్‌ఫోలియోలో ఉత్తమ ఐదు అంశాలను ఉంచి మిగితా వాటిని తొలగించ-మంటుంది. ఆ పిదప ఆ ఐదు అంశాలను గురించి ఆలోచించ-మని అడుగుతుంది. ఈ ఆలోచన దేనికి సంబంధించినది ?

(1) సమాన వ్యక్తుల (పీర్) నిర్ధారణ
(2) స్వీయ నిర్ధారణ
(3) ఉపాధ్యాయురాలి నిర్ధారణ
(4) సంకలన (సమ్మేటివ్) నిర్ధారణ

**149.** ప్రాథమిక స్థాయిలో భాషాభ్యాసానికి ఈ క్రింది వనరులలో ఏది అతి ముఖ్యమైనది ?

(1) బాలల సాహిత్యం
(2) వార్తా పత్రిక
(3) కంప్యూటర్
(4) రియాలియా

**150.** విద్యార్థులో మౌఖిక నైపుణ్యాలు పెంపొందించటంలో ఈ క్రింది వాటిలో అత్యంత ప్రాముఖ్యం లేనిది ఏది ?

(1) ఒక వస్తువును వర్ణించటం.
(2) తమదైన పదాల్లో ఒక కథ చెప్పటం.
(3) ఉపాధ్యాయురాలు చెప్పిన తరువాత కథను తిరిగి చెప్పటం.
(4) ఒక సంఘటనను వర్ణించటం.

www.careerindia.com

## SPACE FOR ROUGH WORK

www.careerindia.com

CAREERINDIA



క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్ లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.
2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ-2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి బాల్- పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.
3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.
4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.
5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.
6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.
7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.
8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్-ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొనబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.
9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.
10. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.
11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.
12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.
13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.
14. పరీక్షా పుస్తకం, మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితుల లోనూ వేరు చేయకూడదు.
15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

www.careerindia.com

CAREERINDIA



**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें ।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉल पॉइन्ट पेन** से भरें । एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है ।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ । परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें ।
4. परीक्षा पुस्तिका एवं उत्तर पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी ।
5. परीक्षा पुस्तिका / उत्तर पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाज़िरी-पत्र में लिखें ।
6. OMR उत्तर पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी । इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए ।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज़ की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है ।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्वीच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए । इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित ।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें ।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर पत्र दिए बिना एवं हाज़िरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे । यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाज़िरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा । **परीक्षार्थी अपने बाएँ हाथ के अंगूठे का निशान हाज़िरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ ।**
12. इलेक्ट्रॉनिक / हस्तचालित परिकलक का उपयोग वर्जित है ।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं । अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा ।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर पत्र का कोई भाग अलग न करें ।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल / कक्ष छोड़ने से पूर्व उत्तर पत्र कक्ष-निरीक्षक को अवश्य सौंप दें । परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं ।**

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY:**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ball Point Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet / Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the examination hall/room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the examination halls/rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his / her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his / her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic / Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall / Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***

www.careerindia.com